పెద్దబాలశిక్ష

శ్రీ వెంపటి సచ్చిదానంద శర్మ

మరి ఆపైన జానకి కూడా తొందరపడ్డా నేమోనని విచారించ పోలేదనుకోండి—నిజానికి, ఉమ్మడి సంసారాలన్నీ తరవాత ఇలా విసుక్కోటాలూ కసుక్కోటాలూ లేకం డావాళ్ళ మార్చుకుపోవటం దాదాపు అసాధ్యమైన విషయం. కాని, ఇవాళ జానకి అన్నమాటల్లోని ప్రత్యేకతను జానకి గుర్తించింది. అంతేకంటే ఎక్కువగా కమల కూడా గుర్తించింది— "కమలా! బాబ్జీని నువ్వలా అయినదానికీ కానిదానికీ వెనకేసుకు రాబోకు. నువ్వలా అంటుంటే తను తప్పుచేసి నందుకు దెబ్బలుతింటున్నానన్న విషయం గ్రహించక, తినేదెబ్బలూ తిని అడ్డగాడిదలా తియారౌతున్నాడు..." ఇలా జానకి ప్రారంభించేసరికి కమల కొయ్యబారినట్లు నిలబడి పోయింది.

జానకి, కమలల మధ్య కేవలం తోడి కోడళ్ళలో ఒకరిపై ఒకరికుండేపాటి అధికారం మాత్రమే వుండేదికాదు. కమలపైన జానకి కొన్ని కొన్ని సమయాల్లో తన స్వంతచెల్లెలి పైనతీసుకునేటంత స్వతంత్రం తీసుకునేది. దీనికి కమల ఏమీ అనుకునేదికాదు. ఒకవిధం గా ఆహ్వానించేది కూడాను. దీనికి కారణం—చంద్రం ఏరికోరి కమలను వివాహం చేసుకుంటానని పట్టుపట్టినప్పుడు జానకి చాలా మంది బంధువుల ఆగ్రహానికి గురియైకూడా కావాలని తమ వివాహం జరిపించటం కానివ్వండి; లేక, పెద్ద తోటికోడలుగా జానకి తనపై ఆపాటి చనువు తీసుకోతగ్గదేనని కమల అనుకోవటం కానివ్వండి—ఏమైనప్పటికీ ఫరవాలేదు.

ఆ కోపం తగ్గటంతో జానకికూడా సానుభూతి గా, "మరి చూడు కమలా! కుఱ్ఱ వెధవ అని చూస్తూ చూస్తూ ఊరుకోవటం ఎలా? వాళ్ళనాన్న గడియారం ఎలా తగలబెట్టాడో చూడు!" అంటూ దినకిడ ఊడదీసివున్న గడియారం ఎత్తిచూపెట్టింది.

కమల బాబ్జీని పనకేసుకు రావటానికి ప్రయత్నించటంలో తనుచేసిన పొరపాటును గుర్తించా నన్నట్టు గుడ్లు వప్పగించి చూస్తూ నిలబడింది. కమలలో వచ్చిన ఈ మార్పును గుర్తించని బాబ్జీ ఏడుస్తూవచ్చి కమలదగ్గర నిలబడ్డాడు.

"ఇంట్లో ఉన్నది ఒక్క వెధవైనా...అబ్బబ్బ! వీడి అగడం పదిమంది పెట్టుగావుంది!" జానకి మళ్ళీ ప్రారంభించింది: "మీ బావగారు ఇంటికివచ్చాక ఇవాళ వీడికెలాగో ఉన్నాయి." అంటూ గడియారాన్ని తను సరిచేయ్యాలని ప్రయత్నం ప్రారంభించింది. కమలకూడా నెమ్మదిగా దగ్గరచేరి కొంచెం సేపు గడియారంవైపు చూసి, "అద్దంకూడా పగలకొట్టినట్టున్నాడే!" అంటూ మానం దాలించింది.

"సరే, ఒకటి సరిగా ఉంచడా యేమిటి? వేలెడు వెధవలేడు! గడియారం అంతా ఎక్కడి దక్కడ ఊడతీసి పెట్టాడు. వీడికి కావలసిందీ లేదు; అక్కర్లేందీ లేదు...అసలెందుకు, ఈ గడియారాన్నిలా తీసికెళ్ళి వాళ్ళ నాన్నగారికి నేనే చూపిస్తాను, రాగానే!" జానకి ఈ మాటలనేసరికి బాబ్జీ మౌనరాగం కాస్తా ఏడుపుగా మారింది.

"శోర్బయ్యి వెధవా! ఇంకా ఏడుస్తున్నాడుకూడా! రెండు లెంపలూ వాయించే వాళ్ళు లేక..." జానకి బాబ్జీముందుకి రెండడుగుల్లో వచ్చి బుగ్గలుగిచ్చి వడిలి పెట్టింది.

బాబ్జీ పెద్దగా ఏడుపు ప్రారంభించాడు. తను అడ్డం పెళ్ళకపోతే వీపుమీద దెబ్బలు కూడా పడతాయని కమల అడ్డంవస్తూ, "ఇందాకటిదాకా కథలు వింటూ నా దగ్గిరే కూర్చున్నాడు. ఇంతలోనే..."

"ఎంతసేపు కావాలేం? నిక్షేపమంటి వస్తువేదన్నా చెడగొట్టాలంటే..." జానకి కూడా తన వాక్యాన్ని పూర్తి చెయ్యకుండా గడియారం మరమ్మతులో పళ్ళసందున పెద పుల్లీ బిగబట్టింది.

ఇది మీకు ఆశ్చర్యం కలిగిస్తే కలిగించవచ్చునుగాని—శ్రీమాన్ సోమశేఖరం గారి చిన్నవాడు బాబ్జీకూడా...ఇప్పుడు వాళ్లమ్మ చేస్తున్నట్లుగానే...గడియారం బాగుచెయ్యాలని తనుకూడా కొద్దిపాటి ప్రయత్నం చెయ్యటంకంటె మరేమీ పెద్ద అపరాధం చెయ్యలేదు. ఈపాటి తన చదువుజ్ఞానాన్ని గ్రహించగల బుద్ధికుశలత పెద్దవాళ్ళకిలేదని గ్రహించి బాబ్జీ ఆపని రెండోకంటెని పడకండా ఉండేలాగా చాటుగానే మొదలు పెట్టాడు.

టేబులుకి అవతలి వైపున కూర్చుని ఉత్తరం వ్రాస్తున్నవాళ్ళమ్మకి తను కేవలం చదువులోనే నిమగ్నుడై ఉన్నాననే భ్రమ కలిగేలాగా "కప్ప, కాకి" అంటూనే దీపపు కీనీడలో గడియారాన్ని కుదరతొయ్యటానికి పూనుకున్నాడు. జానకికూడా తలపంచుకుని ఉత్తరం వ్రాస్తున్నంతసేపూ బాబ్జీ తీసుకున్న ఈ ముందు జాగ్రత్తలన్నీ బాగానే పనిచేశాయి. కాని, జానకి ఉత్తరం పూర్తిచేసిన అలా లొంగదీసుకున్నానన్న గర్వం తన భార్యకు లేదనీ చంద్రానికి తెలుసు. కాకపోతే ఇది మాత్రం అనుకునేవాడు—వయసుతోపాటు బుద్ధి కుశలత...ఇత్యాది విషయాలన్నిటిలోనూ తను చాలా పెద్దవాడన్న విషయం గుర్తించకుండా తన్నుకూడా బాబ్జీతో సమానంగానే చూస్తుందేమో అని!

కమల బాబ్జీని వెంటబెట్టుకుని వస్తూండే సరికి ఆమె తనకు ఈ పొద్దుకి ఆటవిడుపు ఇవ్వబోతోంది కాబోలనుకున్నాడు చంద్రం. కాని వాళ్ళిద్దరూ ఏమాటాపలుకూ, ఏ నవ్వులూ లేకుండా గదివైపు వస్తుండేసరికి చంద్రం ఉత్సాహంలో సగం తగ్గింది. వాళ్ళిద్దరూ గదిసమ్మంలో అడుగుపెట్టిన తీరునుబట్టే గ్రహించాడు—ఎప్పటిలాగా ఆమె బాబ్జీని వెంటబెట్టుకురావటం లేదనీ, వాడే ఆమె అనురాగాన్నర్థిస్తూ ఆమె వెంటవస్తున్నాడని.

కాని, ఇవేమీ గ్రహించనట్టు, "బాబ్జీ! ఇవాళకథ నువ్వుచెప్తావా, నన్నుచెప్పమన్నావా?" అన్నాడు చంద్రం. బాబ్జీ సమాధానమేమీ చెప్పలేదు. మామూలుగా ఐతే, "నేనే చెప్తాను బాబాయ్!" అని ఉత్సాహంగా, "అనగనగా ఒకరాజు. ఆరాజు..." అని చెప్పబోతూ ఉండేవాడు.

"ఏదేశపురాజు?" అడుగులోనే చంద్రం ప్రశ్న! తనకు ఈ కథ చెప్పినవాళ్ళు ఈ వివరాలన్నీ ఇవ్వకపోవటం వల్ల బాబ్జీ తికమకపడి వెంటనే దేశంపేరు దొరకక "రాజు బాబాయ్ రాజు!!" అనేవాడు!

చంద్రం బాబ్జీకన్నింకా నాలుగడుగులు సాగనిద్దామని "సరేలే...ఏ దేశపు రాజైతేనేం? రాజు! ఏంచేశాడారాజు?" అనేవాడు.

"ఏం చేశాడంటే...వేటకు పోయాడు. అలా కొంతదూరం పోయేసరికి ..."

ఇంతలో చంద్రం అడ్డంవచ్చి, "ఒరే! అంతరాజామో! ఒక్కడూ ఎందుకు వెళ్లుంటాడురా వేటికి? పోలెడంతమంది భటుల్ని తీసుకు వెళ్ళడుట్రా?" అనేవాడు.

బాబ్జీ నిజమేనన్నట్టు "తీసుకెళ్ళాడూ..." అనేవాడు.

"మరి ఆవిషయంకూడా చెప్పవేం? అంతమంది సైన్యం వేటకు బయల్దేరాలంటేముందు గుఱ్ఱాలూ, ఏనుగులూ, అవన్నీ సిద్ధం చేసుకుని వుండాలా లేదా? అంతకుముందు వాళ్ళంతా భోజనాలూ, అవ్వీ చేసి వాళ్లు సిద్ధంగా వుండాలా లేదా? విడ్లు భోజనాలు చెయ్యాలంటే వాళ్ల ఆడవాళ్లు అన్నాలు వండివుండాలా లేదా?...మరి ఇవ్వన్నీ చెప్పకుండా ఒక్కసారిగా రాజు వేటకు వెళ్ళాడంటే...ఇర్నున్నపళంగా ఎలా వెడతాడ్రా..." అనేవాడు చంద్రం!

తన కథ ముందుకి నడవటానికిబదులు ఇలా దాన్ని క్రమంగా వనక్కి నడుపుతుండేసరికి బాబాయిని చూస్తే బాబ్జీకి బల్లు మండుకొచ్చేది. చివరికి, "నేను చెప్పను...ఫో!" అనేవాడు.

బాబ్జీకి కాస్త కోపం తగ్గినతరవాత "బాబ్జీ! నేను కథ చెప్తాను వింటావా?" అని, "పూర్వం ఒక బాటసారి మనవూరు కాలవగట్టు వెంటనడుచూ—చాలా దూరంనుంచి నడిచివస్తున్నాడాయె—రేవు దగ్గిరున్న పెద్ద మఱ్ఱిచెట్టుకింద పడుకున్నాడు. చెట్టుపైన బోలెడన్ని పక్షులున్నై. వాటిలా వాటివంక చూస్తూ పడుకున్నాడు. ఒకపక్షి ఎగిరిపోయిందిట. ఇంతలో మళ్ళీ ఒక కాకివచ్చివాలిందిట చెట్టుపైన. మళ్ళీ ఒకపక్షి ఎగిరిపోయిందిట..." ఇలా అంతులేకుండా "ఎగిరింది. వాలింది" అంటూ బాబ్జీకి విసుగెత్తించేవాడు చంద్రం.

ఇంతలో కమల అడ్డంవచ్చి, సానుభూతిగా బాబ్జీకి రాజకుమార్లు, పసుపుముద్రాలు దాటాలూ, రాజకుమార్తెలు, దేవకన్యలు, మణులు, రత్నాలు— ఇత్యాదులతో కూడిన చక్కని కథ చెప్పేది.

కాని ఇవాళ ఇలాటి సంభాషణ కేమీ ఆస్కారం లేకుండా, "ఇహనించీ బాబ్జీతో మీరు మాట్లాడకండి. చెడు సావాసంవల్ల మీరుకూడా చెడిపోతారు!" ఇలా తను, బాబ్జీ అన్ని విషయాలలోనూ సరిఉజ్జీలైనట్టు కమల మాట్లాడినా చంద్రం నవ్వలేకపోయాడు. "ఏరా బాబ్జీ ఒక్కసారిగా అంత చెడ్డవాడి వెలా అయ్యావురా!" అన్నాడు చంద్రం. "అంత మంచివాడి వెలా అయ్యావురా?" అన్నట్లు.

"మీ యిద్దర్లో ఒక్కళ్లదగ్గర్నుంచి తక్కువైన సద్గుణాలు మరొకళ్ల దగ్గర్నుంచి నేర్చుకుని వుంటారు! మంచితనానికి మిమ్మల్ని మించిన వాళ్లెక్కడగనక!"

చంద్రానికి మాత్రం ఇలాటి ఎత్తిపొడుపు సంభాషణ చాలా హాయినిచ్చింది. "ఇంత అదుపాజ్ఞల్లో పెరుగుతున్న మావిమంచి గుణాలు కావని ఎవరనగలుగెద్దూ....." అన్నాడు వెంటనే.

"అయితే...మీరు పుస్తకమెప్పుడు మూసేసిందీ నేను చూడలేదనుకున్నారా? ఎందుకు మూశేశారు? చెప్పరేం? ఆపైన 'వివాహోవిద్యనాశాయ' అని అందరూ అంటున్నారని ఆనిందినంతా నామీద మోపటానికా?..."

"'సర్వం నాశాయ...' అని కూడా అంటున్నారు!" అన్నాడు చంద్రం.

"సంతోషించి తిగ్గదే...మీ చదువుకి నేనడ్డం రాకుండా వుండటానికి నాశాయ శక్తులా ప్రయత్నిస్తున్నాను. సరే, ఇవాళేపే మాపుట్టింటికి పోయి మీపరిక్షలయ్యేదాకా రానుగా!..." కమల ఈమాటన్నీ కొద్దిపాటి ఉపన్యాస ధోరణిలో అంది.

చంద్రం మరింతతాపేగా, "ఈముహూర్తంగా నన్నా నాచదువును గురించి వత్తిడిచేసేవాళ్లు కాకపోవటంవల్లనే ఇప్పుడు నువ్వలా దెప్పిపొడిచినా ఊరుకోవలసిన అవస్థకలిగిందని ఎప్పుడూ తెలియజేసుకున్నాను!" అన్నాడు.

కమల ఈమాటలువినకుండానే బాబ్జీతో "బాబ్జీ! నువ్వుకూడా విన్నావా? రేపు నేను ఊరు వెళ్ళిపోతున్నాను....మీ బాబాయి, నువ్వూ... ఇకనీఇష్టమే ఇష్టం!..." అనేసరికి బాబ్జీ "వల్లోద్దు చిన్నమ్మా!" అని ఏడవటం మొదలుపెట్టాడు.

"ఇక్కడ నేనుండి ఏం లాభం? నా మాట నువ్వు వింటున్నావు గనక?"

"ఇంకెప్పుడూ తెప్పుమని చెయ్యను చిన్నమ్మా! వల్లోద్దు చిన్నమ్మా!!" అని పడపడే అంటూ ఏడవటం మొదలుపెట్టాడు.

కమల ప్రసన్నతవహిస్తున్నట్టు, "నువ్వీ కాగితం, పెన్సిలూ తీసుకుని ఆ మూలకూర్చొని 'ఇంక నే నెప్పుడూ అలరి పనులు చెయ్యను' అని వందసార్లు రాసిచూపించు!" అని భర్తపై ఒకసారిచూచి మెల్ళుదగ్గిరికి పోయి పుస్తకం తెచ్చి చంద్రం చేతికిచ్చింది చదువు ప్రారంభించమని.

"ఎంతవరకు ఈ శిక్ష?" అన్నాడు చంద్రం అమాయకంగా.

"మనవివాహం వల్ల మీ విద్యానాశనం కాలేదని మీరు నిరూపించగలిగేవరకు...బాబ్జీ నూరుసార్లు రాయటం పూర్తిఅయిందా?" కమల ఈ రెండువాక్యాలు ఒక్క గుక్కలోనే అంది!

"కమలా!" గదిసమ్మం దగ్గరనుంచి జానకి పిలుపు హఠాత్తుగా వినబడేసరికి దంపతులిద్దరూ ఒక్కసారి చకితులయ్యారు. ఆమె తమ సంభాషణ విన్నదేమోనన్న అనుమానం, సిగ్గు ఇద్దరి ముఖాల్లోనూ ద్యోతకమౌతోంది.

బాబ్జీని మాత్రం ఒకవిధమైన భయం ఆవహించింది. గడియారాన్నిగురించిన అవివార్తలు తనతల్లి చేరవేసుకొచ్చినదో ఏనే దినులు గుండెల్లో గడబిడ చెయ్యటంమొదలు పెట్టింది.

కమలగదిసమ్మం దాటి బయటికి వచ్చింది. ఆమె ముఖంలో కొద్దిపాటి సగ్గుతోణి కిసలాడుతోంది. ఆశ్చర్యకరమైన విషయాన్ని చెప్పాలని వచ్చినజానకి ఈ విషయాన్ని గమనించినట్లు నటిస్తూ ఆసలు జరిగిన విషయమేమిటో విన్నావా? కుఱ్ఱ వెధవ గడియారాన్ని చెడగొట్టాడే. ఇప్పుడిది మీబావగారు చూస్తే ఎలాగ భగవంతుడా అని మనం సతమతమయ్యామా అసలు మీ భావగారు వయసు—పై బడుతున్న కొద్దీ చిన్నవాళ్ళౌతున్నారు. ఆ గడియారాన్ని ఆస్థికి తీసుకొచ్చింది ఆయనేనట! అది ఆగిపోతే జాగుచెయ్యలేక పోతామా అనివిప్పతీసి, ఏమి చెయ్యటానికీ చేతికాక, రేపు మాపులో జాగు చెయ్యటానికిద్దామని దాన్ని కోటుజేబులో పడేసి బయటికి వెళ్లారట!..." అంటూ ఆడ్డదిడ్డంగా ఉన్న విషయాన్నంతినీ బయటపెట్టింది జానకి తొందరలో.

గుడ్లు వప్పగించి అంతా విందికమల. బాబ్జీయడల ఇంతవరకు తను చూపిన కాఠిన్యతకు పశ్చాత్తాపము, అతనిమీద అనురాగము ఒక్కసారి పొంగుకొచ్చాయి ఆమెలో.

ఇంతలో జానకి తెప్పరిల్లి, "ఇంతకూ, కుఱ్ఱసన్యాసి ఇవాళ అనవసరంగా దెబ్బలు తినాల్సిన రాతి ఉందికాబోలున్ను—వాళ్ళ నాన్నగారు కోటు జేబులో పడేసివెళ్లిన గడియారాన్ని అప్పుడే తీసివుంటాడు—ఆయనే చెప్పారుగా...కొత్తగా వీడు దాన్ని చెడగొట్టిందేమీ లేదుట!" అంది.

తోడికోడళ్ళిద్దరూ ఒకక్షణం నిశ్శబ్దంగా నిలబడ్డారు లోలోపల పలవరిస్తూ. చివరికి జానకి ఒక చిరునవ్వు ముఖంపైకి తెచ్చుకొని కళ్లు పెద్దవిచేస్తూ సాభినయంగా, "ఆయన బజారునుంచి వచ్చి వేసిన మొదటి ప్రశ్న కోటు జేబులో గడియారముందాలి ఏదీఅని! చివరికి దీన్నిగురించి ఎంతెర్రాంతం అవుతుందోనని నాసుండెల్లో రైళ్లు పరుగెత్తినయ్యంటే నమ్ము!" అని పెద్దగా ఒక చిరునవ్వునవ్వి ఇదీ ఇవాళ మీ బావగారు చేసిన ఘనకార్యం; కాకపోతే తీరి కూర్చుని గడియారం వాడుచెయ్యట యేమిటి"...మరీ చిన్నవాళ్లౌతున్నారు!" అని సంభాషణ చాలించి ఇళ్ళవోతూ మళ్ళీ ఆగి, "జాబ్జి ఇక్కడే ఉన్నట్టున్నాడే అదీ... ఒక్కమాట—వాడిమీదట ఇవన్నీ అనబోకు. ఆమాత్రం భయం ఉండాలి వాడికి!" అంటూ చరచరా లోపలికి పోయింది. లోపలినుంచి పిలుపువచ్చేసరికి.

కమల అక్కగారి ఆజ్ఞకు బద్ధురాలౌతూ కూడా బాబ్జీయందు [illegible] అనురాగాన్ని ఏమాత్రం తగ్గించుకోలేకపోయింది. చిన్నమ్మ తనను ఇంతవరకు కోపంగా ఎందుకుచూచికదో, ఇప్పుడు మళ్లీ ఎందుకు అంత అప్యాయంగా దగ్గరకు తీసుకున్నదో అర్థంకాని బాబ్జీ...తనుచేసిన తప్పేమిటో సరిగా అర్థంకాకపోయినా, తనేదో తప్పుచేశానని, అతప్పు చిన్నమ్మ క్షమించిందనీ ఒకగుడ్డి సమాధానంమాత్రం చెప్పుకుని సంతోషపడ్డాడు.

యుద్ధవిజయం పారిశ్రామిక అభివృద్ధిమీద ఆధారపడివుంది

1945 అనంతరం, శాస్త్ర సాంకేతిక రంగంలో యెంతో అభివృద్ధి జరిగింది. సాయుధ సైన్యాలలో యాంత్రిక శక్తుల ప్రభావం దినదినం హెచ్చుతున్నది. మూడవ ప్రపంచయుద్ధం తటస్థించితే, జయాపజయాలు, ఉభయ పక్షాలవారి పారిశ్రామిక శాస్త్ర పరిశోధనా బలాలమీద ఆధారపడివుంటాయి.

ప్రస్తుతం పారిశ్రామికంగా పశ్చిమరాజ్య, సోవియట్ కూటముల బలాబలాలు ఏ స్థితిలో ఉన్నాయి? ఈ రచయిత యుద్ధాత్ పూర్వం, కొంతకాలం లండన్ 'డెయిలీ హెరాల్డు' పత్రికకు సంపాదకుడుగా పనిచేశారు. 1945-47 సంవత్సరాలమధ్య బ్రిటిష్ ప్రధానికి పౌరవ్యవహారాల సలహాదారుగా పనిచేశారు. ప్రస్తుతం, ఆర్థిక విషయాలమీదా, రాజకీయాలమీదా వ్యాసాలు వ్రాస్తూవుంటారు. పారిశ్రామికరంగంలో రష్యా పశ్చిమ రాజ్యాలకంటే చాలా వెనకబడివున్నట్టూ, తత్కారణంగా యుద్ధం తటస్థించితే పశ్చిమరాజ్యాలముందు నిలవలేదని అంటున్నారు.

పారిశ్రామికంగా రష్యా పశ్చిమ రాజ్యాలకు సమఉజ్జీ గాదు

"సైన్యాలు పొట్టమీద ఆధారపడి నడుస్తాయి" అన్నాడు, వెనక, నెపోలియన్. పూర్వపు రోజుల్లోకంటే, ఈనాడు యుద్ధబలాల ఆకలి ఎన్నోరెట్లు పెరిగింది. వాటికి కావలసిన సాధన సంపత్తినంతా అందజేయటానికి వెనక భారీయెత్తు పారిశ్రామిక వ్యవస్థలు పనిచేస్తేనేగాని సైన్యాలు ముందుకు సాగలేవు.

రెండవ ప్రపంచయుద్ధంలో ప్రజాస్వామిక దేశాలకు విజయం కలిగిందంటే, ఇదంతా కేవలం, మిత్రమండలి సైన్యాల వీరధర్మంవల్లనే లభించలేదు. అమెరికా బ్రిటన్ దేశాల మహాయంత్రాలుమహత్తరమైనఉత్పత్తి శక్తివల్ల అలాంటి విజయం సంభవమైంది.

యుద్ధానంతరం శాస్త్ర సాంకేతిక విషయాల్లో ఎంతో అభివృద్ధి వచ్చింది. సాయుధ సైన్యాలలో యాంత్రిక ప్రభావం దినదినం హెచ్చుతున్నది. మూడవ ప్రపంచ యుద్ధం తటస్థించితే, యాపజయాలు ఇరుపక్షాల పారిశ్రామిక శాస్త్ర పరిశోధనా శక్తులమీద ఆధారపడి వుంటాయి. అంతేగాక అవతలివారికి తగినంత పారిశ్రామికశక్తి వుందని తోస్తే, ఏ దురాక్రమణ పరుడూ తెగించి యుద్ధానికి దూకే సాహసాకాశం వుండదు.

పశ్చిమదేశాల పారిశ్రామిక శక్తి యెలా వున్నదో అందనా వేయటానికి మనకి అవసరమైన లెక్కలన్నీ లభించుతాయి. కాని సోవియట్ కూటమి దేశాల లెక్కలు మాత్రం లభించవు. ఇలా ఉభయకూటముల బలాబలాలనూ పోల్చిచూస్తామనే భయంతోనే వారు, సరియైన వివరాలు బయట పెట్టడానికి జంకుతూ వుండవచ్చు. అయినప్పటికీ కొన్ని విషయాలు మనం తెలుసుకోవచ్చును.

పారిశ్రామికాభివృద్ధికి కావలసిన మూలశక్తి

పారిశ్రామికాభివృద్ధికి గాని, అధునాతన యుద్ధశక్తికి గాని ఉక్కు ఉత్పత్తి మూలాధారం. ఇటీవల ఆర్థికకమిషన్ వారు ప్రకటించిన లెక్కలనుబట్టి యూరప్ దేశాలలోని ఆయా కేంద్రాలలో ముడియినుమూ, ముడి ఉక్కు ఎంతెంత ఉత్పత్తిఅవుతూ వుంటుందో బాహాటంగా తెలుస్తోంది. వీటినిబట్టి చూస్తే, పశ్చిమ రాజ్య కూటమిలోవున్న దేశాలలోని ఉక్కుపరిశ్రమ, సోవియట్ కూటమిదేశాల పరిశ్రమకంటే మూడురెట్లు పైచిలుకు వున్నట్టు తేలుతున్నది. యూరప్ దేశాల ముడియినుము ఉత్పత్తి 35,000,000 టన్నులుకాగా సోవియట్ కూటమి దేశాల ఉత్పత్తి 11,600,000. పశ్చిమ యూరప్ దేశాల ముడి ఉక్కు ఉత్పత్తి 45,000,000 టన్నులు; సోవియట్ కూటమి 13,500,000. ఈ పశ్చిమ యూరప్ దేశాల ఉత్పత్తులకు అమెరికాలోని బ్రహ్మాండమైన ఉత్పత్తులుకూడా కలిస్తే పశ్చిమ రాజ్యకూటమి దేశాలకున్న మహాబలమేలాటిదో అందనా వేయవచ్చు. ఉక్కు ఉత్పత్తి పారిశ్రామిక యుద్ధనిర్వహణ శక్తులు రెంటికీ మూలాధారం గనుకను ఉక్కు పారిశ్రామికాభివృద్ధి కంతకూ మూలాధారం గనుకనూ, ఉక్కు పరిశ్రమ తారతమ్యాన్ని పురస్కరించుకుని ఉభయ కూటముల యుద్ధనిర్వహణశక్తినీ అంచనా వేస్తే, ప్రజాస్వామిక దేశాల యుద్ధనిర్వహణ శక్తి, సోవియట్ కూటమిదేశాల శక్తికి తొమ్మిదిరెట్లు పైచిలుకువుందని చెప్పవచ్చు. ఒక్క ఉక్కు విషయంలోనే కాదు; క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిలో కూడా పశ్చిమ దేశాలదే పైచెయ్యి. 1949 సంవత్సరంలో ప్రపంచంలోని మొత్తం క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి467,663,000 టన్నులు; ఈ మొత్తంలో అమెరికా ఒక్కటే 258,200,000 టన్నులు ఉత్పత్తి చేస్తోంది. రష్యా, తూర్పు యూరప్ రాజ్యాలు కలిసి 39,380,000 టన్నులు ఉత్పత్తి చేస్తున్నయ్.

సరఫరా సౌకర్యాల తారతమ్యం

పారిశ్రామికశక్తి అలా వుండగా యుద్ధనిర్వహణకు కావలసిన రెండవ ప్రధానాంగం సరఫరా సౌకర్యాలు. సైనికసరఫరాలకే గాక, దళాలకు కావలసిన ఆహారాది సమస్తావసరాలకూ యుద్ధకేంద్రాలకు జారవేయటానికి సమగ్రమైన సరఫరా సౌకర్యాలుంటేనే అవసరం. సోవియట్ సరఫరా విషయాలకు సంబంధించిన యాంత్రిక భోగట్టాలనూ చాలా గుంభనగా వుంచారు. గత యుద్ధంలో రష్యా తాలూకు 65,000 కిలోమీటర్ల నిడివి రైల్వే మార్గాలూ, 13,000 వంతెనలూ, 428,000 వాగనులూ, 15,800 రైలుఇంజన్లూ ధ్వంసమైపోయినై. యుద్ధానంతరం తిరిగిఎంతోకష్టించి పునర్నిర్మాణం చేసుకున్నా, రష్యా సరఫరా సౌకర్యాలు పశ్చిమరాజ్యాల సరఫరాలకు దీటురావని పలువురు చెబుతున్నారు. లోగడ మాస్కోలో రాయబారిగా వున్న జనరల్ బీడెల్ స్మిత్ ఏమి చెబుతున్నారంటే: సోవియట్ సరఫరాలు మామూలు పారిశ్రామికావసరాలకే చాలీచాలకుండా వున్నాయట. యుద్ధనిర్వహణ అవసరాలను ఆదుకోవాలంటే ఇంకా యెంతో అభివృద్ధి చేసుకోవలసిన పరిస్థితిలో వున్నాయట.

అట్టాంటికే ఒడంబడికదృష్ట్యా సోవియట్ పక్ష నిర్మాతలు బలాంతర్గాములు విరివిగా తయారు చేయటానికి పూనుకున్నారు.

1950-51 వయ్యి జలాంతర్గాములను ఉత్పత్తి చెయ్యాలని అంచనా వేసుకుని పనిచేస్తున్నారు. నాకా విషయాల్లో అధికారగ్రంథమని చెప్పదగిన "యుద్ధనాకలు" అనే బ్రిటిష్ ప్రచురణలో సోవియట్ నాకాభివృద్ధిని గురించి అనేకరహస్యాలు బట్టబయలుచేశారు. ఏది ఏమైనా రష్యాకువున్న నాకా నిర్మాణశాలలు బహుస్వల్పమైనవనీ, సాంకేతిక శిక్షణపొందిన వారుకూడా చాలా స్వల్పంగా వున్నారని ఆగ్రంథకర్త తెలియజేస్తున్నాడు. అందుచేత యెంతతింటాలు బడ్డా 100 కంటేఎక్కువ జలాంతర్గాములను తయారుచేసి వుండరని అయన అంటున్నారు.

ఫ్రాన్సిస్ విలియమ్సు

ముడిపదార్థాల దుబారా

సాంకేతిక విద్యానిపుణులకొరత సోవియట్ లో చాలా వుంది. ఈవిషయం గత యుద్ధంలో మిత్రమండలి సాంకేతిక విద్యాప్రవీణులు గ్రహించారు. ఈ కొరతవల్ల సోవియట్ పరిశ్రమలో ముడి పదార్థాల దుబారా చాలా జరుగుతుంది. 1950 మే డే ఉత్సవాల ప్రకటనలు చూస్తే ఇది నిజమేనని తలుతుంది. 'పారవేసిన తుక్కు ముక్కలతో వారానికి ఒక్కరోజు చొప్పున అయినా ఫాక్టరీలలో ఉత్పత్తులు జరుపుకూ వుండాలని రష్యాలోనూ ఉపగ్రహ దేశాల్లోన్నూ కూడా విరివిగా ప్రచారం చేశారు'

సోవియట్ శాస్త్రవిజ్ఞానవేత్తలలోచాలామంది ఘటికులున్ను మాట వాస్తవమే. కాని జట్ విమానాల పరిశోధనల విషయంలోగాని రాడార్ యంత్రాల నిర్మాణ విషయాల్లోగాని రష్యా, అమెరికాకంటేనూ, ఇతర పశ్చిమ యూరప్ దేశాలకంటేనూ చాలా వెనకబడే వుంది. యుద్ధతరుణంలో రష్యా అధునాతన యుద్ధయంత్రాల నిర్మాణ విషయాల్లో చాలావరకు మిగతా మిత్రరాజ్యాల శాస్త్రవిజ్ఞాన సాంకేతిక విద్యావేత్తలమీద ఆధారపడవలసివచ్చింది. వీటిలో ప్రధాన పరిశోధనలన్నీ అమెరికా బ్రిటన్లలో జరిగి, రష్యాకు వీటితాలూకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయవలసి వచ్చింది. రేడియో బాంబులూ వగైరా అత్యాధునాతన ఆయుధాల నిర్మాణంలో రష్యావారు అమెరికా బ్రిటన్లకంటే ఎంతో వెనకబడి వున్నారు.

కమల బాబ్జీని పనకేసుకు రావటానికి ప్రయత్నించటంలో తనుచేసిన పొరపాటును గుర్తించా నన్నట్టు గుడ్లు వప్పగించి చూస్తూ నిలబడింది. కమలలో వచ్చిన ఈ మార్పును గుర్తించని బాబ్జీ ఏడుస్తూవచ్చి కమలదగ్గర నిలబడ్డాడు.

"ఇంట్లో ఉన్నది ఒక్క వెధవైనా...అబ్బబ్బ! వీడి అగడం పదిమంది పెట్టుగావుంది!" జానకి మళ్ళీ ప్రారంభించింది: "మీ బావగారు ఇంటికివచ్చాక ఇవాళ వీడికెలాగో ఉన్నాయి." అంటూ గడియారాన్ని తను సరిచెయ్యాలని ప్రయత్నం ప్రారంభించింది. కమలకూడా నెమ్మదిగా దగ్గరచేరి కొంచెంసేపు గడియారంవైపు చూసి, "అద్దంకూడా పగలకొట్టినట్టున్నాడే!" అంటూ మౌనం దాలించింది.

"సరే, ఒకటి సరిగా ఉంచడా యేమిటి? వేలెడు వెధవలేడు! గడియారం అంతా ఎక్కడి దక్కడ ఊడతీసి పెట్టాడు. వీడికి కావలసిందీ లేదు; అక్కర్లేందీ లేదు...అసలెందుకు, ఈ గడియారాన్నిలా తీసికెళ్ళి వాళ్ళ నాన్నగారికి నేనే చూపిస్తాను, రాగానే!" జానకి ఈ మాటలనేసరికి బాబ్జీ మౌనరాగం కాస్తా ఏడుపుగా మారింది.

"శోర్బయ్యి వెధవా! ఇంకా ఏడుస్తున్నాడుకూడా! రెండు లెంపలూ వాయించే వాళ్ళు లేక..." జానకి బాబ్జీముందుకి రెండడుగుల్లో వచ్చి బుగ్గలుగిచ్చి వడిలి పెట్టింది.

బాబ్జీ పెద్దగా ఏడుపు ప్రారంభించాడు. తను అడ్డం పెళ్ళకపోతే వీపుమీద దెబ్బలు కూడా పడతాయని కమల అడ్డంవస్తూ, "ఇందాకటిదాకా కథలు వింటూ నా దగ్గిరే కూర్చున్నాడు. ఇంతలోనే..."

"ఎంతసేపు కావాలేం? నిక్షేపమంటి వస్తువేదన్నా చెడగొట్టాలంటే..." జానకి కూడా తన వాక్యాన్ని పూర్తి చెయ్యకుండా గడియారం మరమ్మతులో పళ్ళసందున పెద పుల్లీ బిగబట్టింది.

ఇది మీకు ఆశ్చర్యం కలిగిస్తే కలిగించవచ్చునుగాని—శ్రీమాన్ సోమశేఖరం గారి చిన్నవాడు బాబ్జీకూడా...ఇప్పుడు వాళ్లమ్మ చేస్తున్నట్లుగానే...గడియారం బాగుచెయ్యాలని తనుకూడా కొద్దిపాటి ప్రయత్నం చెయ్యటంకంటె మరేమీ పెద్ద అపరాధం చెయ్యలేదు. ఈపాటి తన చదువుజ్ఞానాన్ని గ్రహించగల బుద్ధికుశలత పెద్దవాళ్ళకిలేదని గ్రహించి బాబ్జీ ఆపని రెండోకంటెని పడకండా ఉండేలాగా చాటుగానే మొదలు పెట్టాడు.

టేబులుకి అవతలి వైపున కూర్చుని ఉత్తరం వ్రాస్తున్నవాళ్ళమ్మకి తను కేవలం చదువులోనే నిమగ్నుడై ఉన్నాననే భ్రమ కలిగేలాగా "కప్ప, కాకి" అంటూనే దీపపు కీనీడలో గడియారాన్ని కుదరతొయ్యటానికి పూనుకున్నాడు. జానకికూడా తలపంచుకుని ఉత్తరం వ్రాస్తున్నంతసేపూ బాబ్జీ తీసుకున్న ఈ ముందు జాగ్రత్తలన్నీ బాగానే పనిచేశాయి. కాని, జానకి ఉత్తరం పూర్తిచేసిన

అలా లొంగదీసుకున్నానన్న గర్వం తన భార్యకు లేదనీ చంద్రానికి తె